క్లుప్తంగా

నేడు బోనాల వేడుకలు

లింగాల: మండల కేంద్రంలో సోమవారం పోశమ్మ బోనాల వేడుకలను నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరస్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం కోటమ్మ మైసమ్మ దేవతకు పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తగిన ఏర్పాట్లు చేస్తునట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

చారకొండ: చైనా పర్యటన ముగించుకొని ఆదివారం శంషాబాద్ విమానాశ్రమం చేరకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఆదివారం మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించి, బొకెలు అందించారు. యువజన నాయకులు సందీప్ రెడ్డి, కొండల్ రెడ్డి, గోపి నాయక్, నేనావత్ శివ తదితరులు ఉన్నారు.

వర్గీకరణ అమలు చేయాలి

కొల్లాపూర్ రూరల్: రాష్ట్రంలో విద్యా, ఉద్యోగాలలో ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఎస్సీలలో ఉన్న 59 కులాలకు న్యాయం చేయాలని దండోరా జాతీయ నాయకుడు కోళ్ల శివ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ బాధ్యత రాష్ట్రాలకే అప్పగిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఈ మేరకు వెంటను వర్గీకరణకు ఆమోదం తెలిపి అమలు చేయాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న ఉద్యోగాలలో రిజర్వేషన్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దండోరా నాయకులు ఉన్నారు.

కరపత్రాలు విడుదల



కల్వకుర్తిరూరల్: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 27న విద్యాసదస్సు నిర్వహిస్తునట్లు తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. అధ్యాపకులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యాదయ్య, రాజేందర్, గోపాల్, సదానందం గౌడ్, పరశురాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని 14వ వార్డుకు చెందిన జంగాచారి ఆయన నివాసంలో కాలు కిందపడి గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బావన్ల మధు బాధితుడిని పరామర్శించి ఆదివారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు రమేశ్‌చారి, భగవంతుచారి, వీరారెడ్డి, విష్ణుమూర్తి, శేఖర్, మల్లేష్, అరవిందు, శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చారకొండ: మండలంలోని ఎర్రవల్లి తండాకు చెందిన మూడావత్ రాజేందర్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి రూ.3 వేలు సమకూర్చారు. ఈ మేరకు గ్రామానికి చెందిన నాయకుడు శ్రీను బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు.

మాజీ ఎంపీటీసీ సేవలు మరువలేం

చారకొండ: జూపల్లిలో మాజీ ఎంపీటీసీ బాలస్వామి చేసిన సేవలు మరువలేనివి అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్ అన్నారు. ఆదివారం మాజీ ఎంపీటీసీ దశదిన కర్మ సందర్భంగా నిర్వహించిన సంతాపసభలో బాలాజీ సింగ్, చారకొండ వెల్దండ మండలాల నాయకులు పాల్గొని బాలస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటయ్య యాదవ్, భూపతి రెడ్డి, సంజీవ్ యాదవ్, విజేందర్ రెడ్డి, రాములు యాదవ్, బాలేమియా, బొజ్జయ్య, తదితరులు ఉన్నారు.

బాధితులకు ఫోన్లు అప్పగింత



పెంట్లవెల్లి: వివిధ కారణాలతో పోన్లు పోగొట్టుకున్నవారు బాధితులు పోలీస్‌స్టేసన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ఫోన్లను రికవరీ చేశారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో బాధితులకు ఫోన్లను ఎస్ఐ అందజేశారు.

బాలికల వసతి గృహం ప్రారంభం

వెల్దండ: మండలం గుండాల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలోని బాలికల వసతి గృహాన్ని ఆదివారం ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక నిధులతో వసతి గృహం నిర్మించినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సుమన్, భాస్కర్, రాహుల్, రాణి, అరుణ, ప్రియా, గజేందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

బీపీ మండల్‌కు ఘన నివాళి



నాగర్‌కర్నూల్‌లో ..



కొల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న బీసీ విద్యావంతుల వేదిక నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలో ఆదివారం బీపీ మండల్ 106వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల్ చిత్రపటానికి బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల్‌కు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్, నాయకులు రవీందర్‌గౌడ్, లక్ష్మయ్య, కొట్ర శ్రీనివాసులు, లింగోజి, నిరంజన్‌యాదవ్, సుధాకర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ ఆశయాల సాధనకోసం కృషి చేస్తామని బీసీ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు విష్ణుమూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు అయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలుచేయాలన్నారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు కట్టా శ్రీనివాసులు, యాదవజాగృతి సేన నాయకులు మేకల రాముడు, సాయిలు, రామస్వామి, మల్లికార్జున్, విజయ్, పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న కందికొండ గీత

నాగర్‌కర్నూల్‌రూరల్: రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన మండల పార్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఇప్పటివరకు 44 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందని రైతులను మోసం చేస్తే చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జి అశోక్, సభ్యులు మోహన్, నాగరాజు, సుభాష్, లక్ష్మీ, మధు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సింగోటం ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు



అచ్చంపేటలో..

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సింగోటంలో ఉన్నత పాఠశాలలో 1999–2000 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం గ్రామ సమీపంలో శ్రీవారి సముద్రం కట్టపై ఉన్న టూరిజం గెస్టు హౌజ్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఉద్యోగ, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. 23 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అచ్చంపేట: పట్టణంలో శ్రీవాణి విద్యానికేతన్ 1998–99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఆటపాటలతో సందడి చేశారు. అప్పటి గురువులను సన్మానించారు. స్నేహితురాలు మాధవి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండటంతో మిత్రుడు ఎస్.రాజు రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. అదే విధంగా శ్రీవాణి హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సేవ కార్యక్రమాలకు నిర్వహణకు మరో రూ.లక్ష విరాళం అందజేశారు. ఉపాధ్యాయులు ఆర్.వీరబ్రహ్మం, విద్యాసాగర్, రజాక్, మనోహర్ రెడ్డి, నర్సింహారెడ్డి, రామస్వామి, అశోక్, జహంగీర్, వెంకటేష్, మల్లయ్య పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



తాడూరు: కోల్‌కత్తాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు భరత్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అంతారంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపి నివాళులర్పించారు. ఘటనకు బాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర సీఎం మమతబెనర్జీ రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, బీమయ్య, ప్రభాకర్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

నిందితులకు రిమాండ్

లింగాల: మండల పరిధిలో ఇటీవల రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన చోరీ కేసులో ఆదివారం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు. మగ్దూంపూర్ చౌరస్తాలో చోరీకి పాల్పడిన సలేశ్వరం, అంబట్‌పల్లిలో దొంగతనం చేసిన చంద్రశేఖర్‌లను కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. జడ్జి వారికి 15 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుల నుంచి సొమ్ము, ఇతర వస్తువులను రికవరి చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

హిందువులపై దాడి చేస్తే ఉపేక్షించం



మాట్లాడుతున్న వెంకటేశ్వరశర్మ

అచ్చంపేట: హిందువులపై దాడిచేస్తే ఉపేక్షించమని జిల్లా విశ్వహిందు పరిషత్ ప్రఖండ ఉపాధ్యక్షుడు పి.వెంకటేశ్వరశర్మ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని భక్త మార్కెండేయ ఆలయం కమ్యూనిటీ హాల్ నిర్వహించిన వీహెచ్‌పీ ప్రఖండ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో హిందువులకు సంబంధించిన వ్యాపారస్తులపై, మహిళలపై దాడులు చేయడం దారుణమన్నారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా దాడులను ఖండించాలన్నారు. అనంతరం విశ్వహిందు పరిషత్ అచ్చంపేట ప్రఖండ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా మంత్రాల వేణుగోపాల్, కార్యదర్శిగా కమలేకర్ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడిగా కోట భాస్కర్, పాపిశెట్టి శ్రీనివాసులు, అనురాధ, సునీతబాయి, మాతృ శక్తి విభాగ్ ప్రముఖ్ హేమలత, సహాయ కార్యదర్శులుగా శకుంతల, పాండురంగం, మహేష్‌చారి, కోశాధికారి కండే బాలరాజు, ఉపకోశాధికారిగా సిద్దంశెట్టి కర్ణాస్వామి, బజరంగ్‌దళ్ ప్రముఖ్ శివచంద్రను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు సుధాకరయ్య, వీరబొమ్ము లక్ష్మీనరసింహ, ప్రమోద్ ప్రసాద్‌సింగ్, కేతేపల్లి వెంకటేష్, బంధం శ్రీను, సాయిలీల, పెద్ద మురళి, కొత్త విజయ్‌కుమార్, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు



చారకొండలో బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు



మన్ననూరులో..



కల్వకుర్తిలో..

కల్వకుర్తిరూరల్: పట్టణంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలను నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. డప్పుచప్పుళ్లకు అనుగుణంగా యువకులు, నృత్యాలు చేశారు. భక్తులతో దేవాలయ ప్రాంగణం కిక్కిరిసింది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, రైస్‌మిల్లర్స్ అసిసోయేషన్ అధ్యక్షుడు జూలూరి రమేశ్‌బాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పట్టణంలో నిర్వహించిన పోచమ్మ బోనాలు, జయప్రకాశ్‌నగర్ తండాలో తీజ్ ఉత్సవాల్లో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఉప్పల వెంకటేష్ హాజరయ్యారు. ఆయన వెంట నాయకులు గణేష్, భగత్‌సింగ్, రామకృష్ణ, కిషోర్, శేఖర్‌గౌడ్, నాగరాజు, గుండ్యానాయక్, రమేష్‌నాయక్, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

మన్ననూర్: స్థానిక జంగాల కాలనీవాసులు పోచమ్మ బోనాల పండుగను నిర్వహించారు. మహిళలు బోనాలను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం ఆలయానికి బయలుదేరారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. కాలనీ వాసులు కోళ్లు, పొటేళ్లు, మేకపోతులను బలి ఇచ్చారు.

చారకొండ: మండలంలోని జూపల్లిలో గేల్వాలాంబ మాత బోనాలను ఘనంగా నిర్వహించారు. బోనాలను అలంకరించి డప్పు చప్పుళ్ల మధ్య ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని జప్తీ సదగోడు, కాంసానిపల్లిలో పెద్దమ్మ బోనాల ఉత్సవాలు అంబరాన్నంటాయి. అమ్మవార్ల ఆలయాల చుట్టు మహిళలు బోనాలతో ప్రదక్షిణలు చేసి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించారు.



కాంసానిపల్లిలో

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తిరూరల్: మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు.మధు, బాలయ్య, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శ్రీధర్, జంగయ్య, రుక్నద్దిన్, గణేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్, మధుసూదన్‌రెడ్డి, నిరంజన్, తిరుమల్‌రావు, ప్రభాకర్, నర్సింహ్మముదిరాజ్, ఆనంద్, యాదగిరి, రమేష్‌గౌడ్, ప్రసాద్, శ్రీనుగౌడ్, హన్మంత్‌నాయక్, బాల్‌చెన్నయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

తెలకపల్లి: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య అన్నారు. ఆదివారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి కాలినడకన శ్రీశైలం వెళ్తున్న స్వాములకు యాదయ్య స్వాగతం పలికారు. స్వాములకు ఆర్థిక సహాయం చేసి అల్పాహారాన్ని అందించి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొగిలి నిరంజన్, వెంకటయ్య, బాలస్వామి, సన్నయ్య, లింగయ్య, బాలయ్య, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో మేకలు మృతి

ఊర్కొండ: కుక్కల దాడిలో మేకలు మృతి చెందిన ఘటన మండలంలోని బొమ్మరాశిపల్లిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం రోజువారీగా తన వ్యవసాయ భూమిలో ఉన్న షెడ్డులో శనివారం రాత్రి మేకల మందను ఉంచి ఇంటికి వచ్చాడు. ఆదివారం తెల్లవారు జామున వెళ్లి చూడగా కుక్కలు దాడిలో 13 మేకలు మృతి చెంది కన్పించాయి. సుమారుగా రూ.లక్ష వరకు నష్టి వాటిల్లిందని బాధితుడు తెలిపారు.

అంబులెన్స్‌లో ప్రసవం

లింగాల/తెలకపల్లి: మండలంలోని అవుసలికుంట గ్రామానికి చెందిన అరుణకు ఆదివారం పురిటి నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్‌కు తరలిస్తుండగా మార్గం మధ్యలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఘటన చోటు చేసుకుంది. 108 అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మహిళ పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని సీహెచ్‌సీకి తీసుకొచ్చారు. ఆమెను పరిశీలించిన వైద్యులు నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. దీంతో గర్భిణిని అంబులెన్స్‌లో జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా తెలకపల్లి మండలం రాంరెడ్డిపల్లి గ్రామ సమీపంలో పురిటి నొప్పులు అధికం అయ్యాయి. అంబులెన్స్ సిబ్బంది పైలెట్ వెంకటేష్, ఈఎంటీ తిరుపతయ్య పర్యవేక్షణలో మహిళ పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు.

శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



చారకొండ: మండలంలోని చంద్రాయన్‌పల్లిలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు మాజీ బీసీ కమిషన్ సభ్యుడు, బీజేపీ నాయకుడు ఆచారి హాజరై భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రెడ్డి, రాఘవేందర్ గౌడ్, దుర్గప్రసాద్, రవి నాయక్, వెంకట్‌గౌడ్, కిరణ్, కుమార్ ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పెంట్లవెల్లి: మండలంలోని మల్లేశ్వరంలో మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ ఆదివారం ముగ్గురి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ అందజేశారు. వెంకటేశ్వర్లు, రాజుకుమార్, నర్సింహ, రమేష్, రాజులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం



పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వెళ్లే రోడ్డులో విద్యుత్ స్తంభం రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉంది. గతంలో మట్టి రోడ్డుకు స్తంభం ఒకవైపు ఉండటంతో వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదు. ప్రస్తుతం సీసీ రోడ్డు వేయడంతో విద్యుత్‌స్తంభం రోడ్డు మధ్యలో దర్శనమిస్తోంది. సిద్ధార్థ విద్యాలయం, ఎస్ఆర్ పాఠశాల, పోలీస్‌స్టేషన్‌కు ఈ దారి గుండా వెళ్లాల్సిందే. స్తంభం రోడ్డు మధ్యలో ఉండటంతో విద్యార్థులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.

– తెలకపల్లి

సంప్రదించవలసిన అధికారి: సంతన్‌తేజ, ఏఈ, సెల్: 94408 13490

గిరిజనుల సంక్షేమమే ధ్యేయం



తీజ్ ఉత్సవాల్లో ఊయల ఊగుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తిరూరల్: గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో జయప్రకాశ్‌నగర్ తండాలో నిర్వహించిన తీజ్ ఉత్సవ ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గిరిజనుల సంస్కృతీ, సంప్రదాయాలకు తీజ్ వేడుక ప్రతీక అని కొనియాడారు. 9 రోజుల పాటు యువతులు భక్తి శ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. అనంతరం గిరిజనునులతో కలిసి నృత్యం చేసి ఊయల ఊగారు. నూతనంగా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటైన తండాలకు రహదారుల నిర్మాణం కోసం రూ. కోట్లు కేటాయించామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బాలాజీ సింగ్, హనుమానాయక్, ఆనంద్‌కుమార్, భూపతిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణుడి, గోపిక వేషధారణలో చిన్నారులు

కల్వకుర్తి: పట్టణంలోని మిలీనియం పాఠశాలలో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుధర్ కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలన్నారు. కరస్పాండెంట్ కర్ణాకర్‌లు విద్యార్థులను అభినందించారు.